మార్చి 16, శుక్రవారము బహుళ చతుర్దశి సా.6.18 శతభిషం సా.6.42 సాధ్యయోగం రా.9.23 శకునికరణం సా.6.18 రాహుకాలం: ఉ.10.56 - మ.12.25 గుళిక కాలం: ఉ.7.57 - ఉ.9.26 యమగండం: మ.3.24 - సా.4.53 వర్జ్యం: రా.1.22- తె.3.02 అమృత: ఉ.11.05 - మ.12.47 దుర్ముహూర్తం: ఉ.8.50 - ఉ.9.38 మ.12.49 - మ.1.37 సూర్యోదయం ఉ.6.27 సూర్యాస్తమయం సా.6.23 చంద్రోదయం ఉ.6.07 చంద్రాస్తమయం సా.5.31 **శుభసమయం :** ఉ.10.00-ఉ.10.30వ., మ.1.38-మ.3.00వ., సా.5.00-సా.6.00వ.

మార్చి 17, శనివారము అమావాస్య సా.6.42 పూర్వాభాద్రా సా.7.41 శుభయోగం రా.8.31 చతుష్పాత్‌కరణం ఉ.6.34 నాగవకరణం సా.6.42 రాహుకాలం: ఉ.9.26 - ఉ.10.55 గుళిక కాలం: ఉ.6.26 - ఉ.7.56 యమగండం: మ.1.54 - మ.3.24 అమృత: 25 ఉ.11.24 - మ.1.04 దుర్ముహూర్తం: ఉ.6.26 - ఉ.7.14 ఉ.7.14 - ఉ.8.02 సూర్యోదయం ఉ.6.26 సూర్యాస్తమయం సా.6.23 చంద్రోదయం ఉ.6.45 చంద్రాస్తమయం సా.6.22 **ఫాల్గుణ అమావాస్య. శుభసమయం :** లేదు.

చైత్రమాసం-వసంతఋతువు-ఉత్తరాయణమ్ 18-03-2018 నుండి 16-04-2018 వరకు.

మార్చి 18, ఆదివారము శుద్ధ పాడ్యమి సా.6.32 ఉత్తరాభాద్రా రా.8.07 శుక్లయోగం సా.7.14 కింస్తుఘకరణం ఉ.6.41 బవకరణం సా.6.32 బాలవకరణం ఉ.6.16 రాహుకాలం: సా.4.53 - సా.6.23 గుళిక కాలం: మ.3.24 - సా.4.53 యమగండం: మ.12.24 - మ.1.54 వర్జ్యం: ఉ.7.55

- ఉ.9.32 అమృత: మ.3.16 - సా.4.54 దుర్ముహూర్తం: సా.4.47 - సా.5.35 సూర్యోదయం ఉ.6.26 సూర్యాస్తమయం సా.6.23 చంద్రోదయం ఉ.6.45 చంద్రాస్తమయం సా.7.15 **ఉగాది (విళంబి నామ సంవత్సరం).** **శుభసమయం :** ఉ.7.00–ఉ.7.54వ., ఉ.11.00–మ.12.00వ., మ.2.00–మ.3.00వ.

మార్చి 19, సోమవారము శుద్ధ విదియ సా.5.53 రేవతి రా.8.06 బ్రహ్మయోగం సా.5.35 కౌలవకరణం సా.5.53 తైతులకరణం తె.5.25 రాహుకాలం: ఉ.7.55 - ఉ.9.24 గుళిక కాలం: మ.1.54 - మ.3.24 యమగండం: ఉ.10.54 - మ.12.24 వర్జ్యం: ఉ.8.07 - ఉ.9.43 అమృత: సా.5.45 - సా.7.21 దుర్ముహూర్తం: మ.12.00 - మ.12.48 మ.3.12 - సా.4.00 సూర్యోదయం ఉ.6.25 సూర్యాస్తమయం సా.6.23 చంద్రోదయం ఉ.7.24 చంద్రాస్తమయం రా.8.09 **శుభసమయం :** ఉ.6.00–ఉ.7.00వ.,

మార్చి 20, మంగళవారము శుద్ధ తదియ సా.4.51 అశ్విని సా.7.42 ఐంద్రయోగం మ.3.36 గరజికరణం సా.4.51 వణిజకరణం తె.4.12 రాహుకాలం: మ.3.24 - సా.4.54 గుళిక కాలం: మ.12.24 - మ.1.54 యమగండం: ఉ.9.24 - ఉ.10.54 వర్జ్యం: మ.3.46 - సా.5.21 రా.9.16 - రా.10.49 అమృత: మ.12.40 - మ.2.14 దుర్ముహూర్తం: ఉ.8.48 - ఉ.9.36 మ.2.24 - మ.3.12 సూర్యోదయం ఉ.6.24 సూర్యాస్తమయం సా.6.24 చంద్రోదయం ఉ.8.06 చంద్రాస్తమయం రా.9.05 **శుభసమయం :** ఉ.8.00–ఉ.8.23వ., సా.5.22–సా.6.00వ.

మార్చి 21, బుధవారము శుద్ధ చవితి మ.3.29 భరణి సా.6.59 వైధృతియోగం మ.1.23 విష్టికరణం మ.3.29 బవకరణం రా.2.42 రాహుకాలం: మ.12.24 - మ.1.54 గుళిక కాలం: ఉ.10.53 - మ.12.24 యమగండం: ఉ.7.53 - ఉ.9.23 అమృత: మ.2.22 - మ.3.55 దుర్ముహూర్తం: మ.12.00 - మ.12.48 సూర్యోదయం ఉ.6.23 సూర్యాస్తమయం సా.6.24 చంద్రోదయం ఉ.8.51 చంద్రాస్తమయం రా.10.04 **శుభసమయం :** మ.1.55–మ.3.00వ., సా.4.00–సా.5.00వ.

EFEFE **వధూవరులకు ఏక నక్షత్రమైనను దోషములేని నక్షత్రములు** EFEFE

శ్లో ॥ *విశాఖికార్ద్ర శ్రవణ ప్రజేశ తిష్యాంతతత్పూర్వముఖాః ప్రశస్తాః*
స్త్రైపుంసతారైక్య పరిగ్రహేతుః శేషావివర్జ్యా ఇతిసంగిరంతి ॥

తా ॥ విశాఖ, ఆర్ద్ర, శ్రవణ, రోహి, పుష్య, రేవతి, ఉత్తరాభాద్ర, మఖ – ఈ రాశి నక్షత్రములలో జన్మించిన వధూవరులకు ఏక నక్షత్రంబైనను వివాహము శుభంబు. తక్కినవి పనికిరావు. అని "విధిరత్న" వచనమే కాక "ముహూర్తదర్పణ" ములో కూడా పై 8 నక్షత్రములే చెప్పబడినవి.

-: రాశికూట విషయ వివరణము :-

ముహూర్త దర్పణ గ్రంధానుసారము :– శ్లో ॥ ద్వికే ద్వాదశకే మృత్యు ః (౨– ౧౨ మృత్యువు) ఆయుర్ద్వాదశ కేద్వికే (౧౨– ౨ ఆయువు) తృతీయైకాదశం దుఃఖం (౩– ౧౧ దుఃఖం) సుఖమేకాదశత్రికే (౧౧– ౩ సుఖం) చతుర్దదశకేనిస్వం (౪– ౧౦ దారిద్ర్యం) ధనం దశచతుర్థకే (౧౦– ౪ ధనం) అశుభం పంచనమే (౫– ౯ అశుభం) శుభంతు నవపంచకే (౯– ౫ శుభం) షష్టాష్టకే పుత్రనాశః (౬– ౮ పుత్రనాశము) పుత్రలాభోష్ట షష్టకే (౮– ౬ పుత్రలాభం) నమసప్తేతు మాంగల్యం (౭– ౭ మాంగల్యము) దంపత్యోః ప్రీతివర్ధనం. పై శ్లోకానుసారము వధూవరుల అష్టకూట పొంతనములో రాశి కూటములు శుభప్రదము లెవ్వియో, అశుభప్రదము లెవ్వియో తెలుపబడినవి.

వివాహ సంబంధముగ వధూవరులకు నక్షత్ర రాసుల పొంతనము

శ్లో ॥ *దంపత్యోర్జన్మనక్షత్ర మేకపాదంగతం యది ః తయో ః పరస్పరం నిత్యం అత్యంత కలహోభవేత్ ।*
దంపత్యో రేకరాసిత్యే భిన్నరంభవేద్య ది । నక్షత్రేకం భిన్నరాశౌ నాడీ దోషో న విద్యేతే ॥

తా ॥ వధూవరులకు ఏకనక్షత్రము, ఏకపాదమైన పరస్పర కలహమును, ఏక రాసియైనచో నక్షత్రభేదమును, ఒకేనక్షత్రమైన రాసి భేదమైనచో నాడీ దోషము లేదు.

కుజదోషములేని నక్షత్రములు

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, ఉత్తర, స్వాతి, అనూరాధ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణము, ఉత్తరాభాద్ర, రేవతి – ఈ నక్షత్రములందు జన్మించినవారికి కుజదోషము లేదు.

కుజదోష విచారము

1. 2, 12, 4, 7, 8 – ఈ రాసులలో కుజుడున్నచో పురుషులకు భార్య చనిపోవును. స్త్రీలకు భర్త చనిపోవును.
2. ఆర్క – సూర్యుడు, ఇందు – చంద్రుడు, వీరి రాసులగు సింహ, కర్కాటక రాసులందు పుట్టినవారికి కుజదోషములేదు.
3. అంగారకునికి స్వ క్షేత్రములైన మేష, వృశ్చిక రాసులందును, ఉచ్చ అయిన మకర రాసియందును, కుజునికి మిత్రులైన గురు, రవి, రాసులైన ధనుః మీనం, సింహరాసులందు పుట్టినవారికి కుజదోషము లేదు.
4. మిధున, కన్య రాసులందు పుట్టినవారికి రెండవ యింట యందున్న కుజదోషము లేదు.
5. తుల, వృషభరాసులందు పుట్టినవారికి పన్నెంటింటనున్న కుజదోషము లేదు.
6. మేష, వృశ్చిక రాసులందు పుట్టినవారికి నాల్గవయింట వున్న కుజదోషము లేదు.
7. మకర, కర్కాటక రాసులందు పుట్టినవారికి ఏడింటనున్న కుజదోషము లేదు.
8. ధనుస్సు, మీనరాసులందు పుట్టినవారికి ఎనిమిదవయింట నున్న కుజదోషము లేదు.
9. కుంభము, సింహము యీ రాసులందు పుట్టినవారికి కుజదోషము లేదని దేవకేరళమను గ్రంథమునందు చెప్ప బడినది.
10. కుజుడు గురువుతో కలిసియున్నను, గురువుచేత చూడబడి యున్నను అట్టి జాతకునికి కుజదోషము లేదు.
11. పురుషులకు రెండవయింట, ఏడవయింట కుజుడున్న ఎక్కువ దోషము. స్త్రీలకు నాలుగు ఎనిమిది యిండ్లయందు కుజుడున్న ఎక్కువ దోషము.

12. స్త్రీలకు గాని, పురుషులకు గాని ఎనిమిదవయింటగాని కుజుడున్నచో ఎక్కువ దోషము.

13. దంపతులు పుట్టినరాశికి పండ్రెండు, రెండు, నాలుగు ఎనిమిది లగ్నముల నెక్కడ కుజుడున్నను దోషము. జన్మలగ్నము నుండి కాని, చంద్రుడున్న రాశినుండి గాని, శుక్రుడున్న రాశి నుండిగాని కుజదోషమును చూచుచుండవలయును. దంపతులకు జన్మ రాశి, చంద్రరాశి శుక్రరాశులనుండి ఎచ్చట కుజ దోషమున్నను పరిహారమగును.

14. ఈ విధముగ కుజదోష పరిహారమున్నచో దంపతులకు దీర్ఘకాల దాంపత్యము, సంతానము, ఎక్కువ ధనము, సౌఖ్యము కలిగి యుండును. దంపతులలో నేనొక్కరికి కుజదోషము ఉన్ననూ మరణము, భయము, సంతాన నష్టము కలుగును.

ఏకోదర సంస్కార నిర్ణయము

అన్నదమ్ములకు సమానమైన సంస్కారము ఏక ముహూర్తమున చేయకూడదు. అథవా ఆరు మాసములయిన సంధి యుండవలయును. లేదా ఫాల్గుణ మాసములో నొకరికిని, ముందురాగల చైత్ర-వైశాఖములలో నొకరికిని చేయుట కలదు. లేక తప్పనిసరిగా చేయవలసిన పరిస్థితులలో ఆయన భేదము చేతను, అధమ పక్షమున ఋతు భేదముచేతను చేసికొనుచున్నారు. అన్నా చెల్లెలు సంస్కారమొక ముహూర్తమున చేయవచ్చును. తన పుత్రికను ఇచ్చిన ఇంటిలో తన కుమారునకు కన్యను తేకూడదు. మొదలు ఇవ్వబడిన పుత్రిక జీవించియుండగ మరొక పుత్రికను తిరిగి యివ్వకూడదు. పుత్రికా జ్యేష్ఠ పుత్రులకు చేయు సంస్కారమును విడిచి కనిష్ఠ పుత్రిక, పుత్రులకు చేయకూడదు. జ్యేష్ఠ సంతానమునకు జ్యేష్ఠమాసమున, జ్యేష్ఠనక్షత్రము గలవారికిని త్రిజ్యేష్ఠము గనుక వివాహాది శుభకార్యములు చేయకూడదు. జన్మ జన్మతిథి, జన్మనక్షత్రము, జన్మలగ్నములకు శుభకార్యములు చేయకూడదు.

వింశతి వర్గములు

దైవజ్ఞులు వివాహ ప్రకరణమున వధూవరుల పొంతనములను గూర్చి కొందరు వింశతి వర్గములనియు, కొందరు ద్వాదశ వర్గములనియు, కొందరు దశవర్గములనియు, కొందరు అష్టవర్గములనియు, కొందరు షడ్వర్గములు ప్రధానమనియు, కొందరు చతుర్వర్గములు ప్రధానమనియు చెప్పుచున్నారు.

శాస్త్రముల అభిప్రాయము ననుసరించి ఇరువది వర్గములు ఈ క్రింద వివరించబడుచున్నవి.

వింశతి వర్గ నామములు

1. గ్రహమైత్ర వర్గము
2. గణవర్గము
3. స్త్రీదీర్ఘ వర్గము
4. యోనివర్గము
5. నాడీవర్గము
6. రాశివర్గము
7. మహేంద్రవర్గము
8. గణితగతాయుష్య వర్గము
9. ఆయవర్గము
10. వశ్యవర్గము
11. దినవర్గము
12. జాతివర్గము
13. వేదావర్గము
14. పక్షివర్గము
15. రజ్జువర్గము
16. యోగినీవర్గము
17. లింగవర్గము
18. భూతవర్గము
19. చంద్రయోగవర్గము
20. గోత్రవర్గము

1. గ్రహమైత్రవర్గః వివరణము :

గ్రహములు	రవికి	చంద్రునకు	కుజునకు	బుధునకు	గురువునకు	శుక్రునకు	శనికి
మిత్రులు	చం-కు-గు	ర-బు	ర-చం-గు	ర-శు	ర-చం-కు	బు-శ	బు-శు
సములు	బు	కు-గు-శు-శ	శు-శ	కు-గు-శ	శ	కు-గు	గు
శత్రువులు	శు-శ	లేరు	బు	చం	బు-శు	ర-చం	ర-చం-కు

ఈ చక్రము నైసర్గికమగు (స్వభావసిద్ధమగు) శత్రుత్వమును, మిత్రత్వమును, సమత్వమును తెలియజేయుచున్నది.

విశేషములు

రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందు గల గ్రహములు తాత్కాలిక మిత్రులగుచున్నారు. 1-5-6-7-8-9 స్థానములయందు గల గ్రహములు తాత్కాలిక శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులయిన, అధి మిత్రులగుచున్నారు.

నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధి శత్రువులగుచున్నారు.

నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైనను, నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైనను సములు అగుచున్నారు. నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన శత్రువులుగానే అగుచున్నారు. తాత్కాలిక మిత్రులైన మిత్రులుగానే అగుచున్నారు అని తెలియదగియున్నది.

1. **ఫలం** : వధూవరుల యొక్క జన్మ రాశ్యాధిపతులు మిత్రులైనను, ఏకరాశ్యాధిపత్యము కలిగియున్నను శుభప్రదము. శత్రువులైన వధూవరులు పరస్పరము కలహము కలవారగుదురు.

2. **గణవర్గము** : పునర్వసు, పుష్యమి, స్వాతి, హస్త, శ్రవణం, రేవతి, అనూరాధ, మృగశిర, అశ్విని - ఈ తొమ్మిది నక్షత్రములు దేవగణ నక్షత్రములు. రోహిణి, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, ఆర్ద్ర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర - ఈ తొమ్మిది నక్షత్రములు మనుష్యగణ నక్షత్రములు.

కృత్తిక, ఆశ్లేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం - ఈ తొమ్మిది నక్షత్రములు రాక్షసగణ నక్షత్రములు.

ఫలం: శ్లో ॥ **స్త్రీ రాక్షసగణాజ్ఞాతా హంతి మర్త్యగణం పరమ్ ।**

తా ॥ వధూవరుల నక్షత్రములు ఏకగణమైన ఉత్తమం, దేవమనుష్య గణములలో చేరిన మధ్యమం, దేవరాక్షస గణములలో చేరిన అశుభం, మనుష్యరాక్షస గణములలో చేరిన మరణం అని తెలియదగినది.

3. **స్త్రీదీర్ఘ వర్గము** : **వధూనక్షత్రమారభ్య వరభంచోర్ధ్వ సంస్థితమ్ ! వరభం**
శుభదంప్రోక్తమితిదైవవిదాంవరైః ।

ఫలం : తా ॥ వధూనక్షత్రము మొదలు వరనక్షత్రమువరకు లెక్కించగా ప్రథమ నవకములో చేరియున్న అశుభం, సదా కలహప్రదము అనియు, రెండవ నవకములో చేరియున్న మధ్యమ ఫలము అనియు, మూడవ నవకములో చేరియున్న శుభదాయకము, సుఖదాయకము అనియు దైవజ్ఞులలో కొందరు చెప్పుచున్నారు. మరికొందరు అట్లు లెక్కించుటలో వరనక్షత్రము వధూనక్షత్రము నుంచి

13 నక్షత్రములకు పైనయున్న అత్యంత శుభదాయకమని చెప్పుచున్నారు. మరికొందరు వర నక్షత్రము వధూనక్షత్రమునకు పై సంఖ్యలోనున్న శుభకరమేననియు చెప్పుచున్నారు.

4. **యోనివర్గము :** అశ్విని–శతభిషం గుఱ్ఱములు, భరణి–రేవతి యేనుగులు, కృత్తిక–పుష్యమి మేకలు, రోహిణి–మృగశిర సర్పములు, ఆర్ద్ర–మూల కుక్కలు, పున–ఆశ్రేష పిల్లులు, మఖ–పుబ్బ ఎలుకలు, హస్త–స్వాతి ఎనుములు, చిత్త–విశాఖ పులులు, అనూ–జ్యేష్ఠ జింకలు, ఉ.ఫ.–ఉ.భా. ఆవులు, అభి–ఉ–షా ముంగిసలు, పూ.భా. –ధని– సింహములు, పూ.షా–శ్రవ–కోతులు. ఈ నక్షత్రముల జంటలో మొదటి నక్షత్రము పురుష నక్షత్రము గాను, రెండవ నక్షత్రము స్త్రీ నక్షత్రముగాను తెలియదగియున్నది.

ఫలం : తా ॥ స్త్రీ, పురుషులు ఏక యోనివర్గములో చేరియున్న సంపద కలుగును. వేరు వేరు యోనివర్గములలో నున్న మధ్యమ ఫలము. శత్రుత్వముగల యోని వర్గములలో చేరిన అశుభప్రదము మరియు స్త్రీ తారలకు స్త్రీ తారల తోటి సంబంధము కలుగకూడదు. అట్లు జరిగెనేని మధ్యమ ఫలము, పురుష తారలకు పురుష తారలతోటి సంబంధము కలిగిన దాంపత్యము సర్వకాల సర్వావస్థల యందును కలహములు కలదై అశుభమును పొందుచున్నది.

నైసర్గిక విరోధముగల జంటల వివరము

1. గో–వ్యాఘ్రములు
2. గజ–సింహములు
3. అశ్వ–మహిషములు
4. శునక–హరిణములు
5. నకుల–సర్పములు
6. వానర–మేషములు
7. మార్జాల–మూషకములు

ఇటుల యే నక్షత్రములకు పరస్పర విరోధము స్వతస్సిద్ధమో అట్టి విరుద్ధ నక్షత్రముల సంబంధము కలిగిన వధూవరులు సదా వైరములు కలవారై యుందురు అని తెలియదగియున్నది.

5. **నాడీవర్గః ॥** (18) చతుష్పాన్నక్షత్రములు – ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి అశ్విన్యాదిగా మూడు వ్రేళ్ళయందును,

ఫలం : (6) త్రిపాన్నక్షత్రములు – ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి కృత్తిక మొదలుగా నాలుగు వ్రేళ్ళయందును, (3) ద్విపానక్షత్రములు – ఈ నక్షత్రములయందు బుట్టిన స్త్రీకి మృగశిర మొదలుగా అయిదు వ్రేళ్ళయందును లెక్కించగా కన్యాజన్మ నక్షత్రము వరుని జన్మ నక్షత్రమున్న వ్రేలియందు కాక మరియొక వ్రేలియందున్న శుభకరమున్నూ సౌభాగ్య ప్రదాయకమున్నూ అగుచున్నది. అని తెలియవలెను.

6. రాశివర్గ ః ॥

ఫలం :

స్త్రీ రాశికి – పురుష రాశి 12 అయిన
పురుషరాశికి – స్త్రీ రాశి 2 అయిన } దీర్ఘాయుష్యం

వ్యుత్క్రమముగా

స్త్రీ రాశికి – పురుషరాశి 2 అయిన
పురుషరాశికి – స్త్రీ రాశి 12 అయిన } మృత్యువు

ఇటులనే పై భాగములను తెలియదగియున్నది. అనగా స్త్రీ రాశికి, పురుషరాశి 12–11–10–9–8 అయిన క్రమముగా దీర్ఘాయుష్యం, సౌఖ్యం, ధనసమృద్ధి, శుభము, పుత్రసంపదలు గలుగును. శుభకరములు అని తెలియవలెను.

స్త్రీ రాశికి, పురుషరాశి 2–3–4–5–6 అయిన క్రమముగా మరణము, దుఃఖము, దారిద్ర్యము, అశుభము, పుత్రనాశనము కలుగును గాన అశుభకరమని తెలియదగియున్నది.

స్త్రీ రాశి పురుషరాశి ఒక్కటియైనను సమ సప్తక రాశులైనను అత్యుత్తమము. అనగా పుత్రలాభము, అన్యోన్యానురాగము, మాంగల్యము, సర్వసంపదలు లభించును. శుభదాయకము అని తెలియదగియున్నది.

7. మహేంద్రవర్గ ః ॥

ఫలం : వధూనక్షత్రం మొ॥ వరనక్షత్రం వరకు గణనము చేయగా 4–7–10–13–16–19–22–25 ఈ యెనిమిది వర్గములు మహేంద్ర వర్గములు. ఈ సంఖ్యలు వచ్చెనేని దంపతులకు సుపుత్ర ప్రదములు. ఇతర వర్గములు (అనగా 1–2–3–5–6–8– 9–11–12–14 –15–17–18–20–21–23–24–26–27) ఈ సంఖ్యలు వచ్చెనేని దంపతులకు కలహ ప్రదములు అని తెలియవలెను.

8. గణితగతాయుష్య వర్గః ॥ వధూవరుల జన్మనక్షత్రములలో వధూనక్షత్రము మొదలు వరనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే గుణించి 28 చే భాగించగా మిగిలిన శేషము వధూశేషము. తిరిగి ఇటులనే వరనక్షత్రము మొదలు వధూనక్షత్రము వరకు (అభిజిత్తుతో లెక్కించవలెను) లెక్కించి ఆ సంఖ్యను 7చే పెంచి 28చే భాగించగా మిగిలిన శేషము వరశేషము.

ఫలం : ఈ వరశేషము వధూశేషము కంటే తక్కువ అగునెడల దంపతులలో ముందు పురుషునకు మరణం కలుగును. వరశేషమధికమాయెనేని ముందు స్త్రీకి మరణం కలుగును అని తెలియవలెను.

9. ఆయవర్గ ః ॥

తూర్పు	-	ధ్వజ	అశ్విని	ఆశ్రేష	అనూరాధ	పూర్వాభాద్ర
ఆగ్నేయం	-	ధూమ	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
దక్షిణం	-	సింహ	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
నైఋతి	-	శునక	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
పడమర	-	వృషభ	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
వాయవ్యం	-	ఖర	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
ఉత్తరం	-	గజ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ	
ఈశాన్యం	-	కాక	పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలం : వధూవరుల జన్మ నక్షత్రములలో పురుష జన్మనక్షత్రము యే ఆయముగల నక్షత్రములలో నున్నదో తెలుసుకొని ఆ ఆయమునకు అయిదవ ఆయమునగల నక్షత్రములయందు స్త్రీ జన్మ నక్షత్రముండెనేని నిత్యము వధూవరులు కలహములు కలిగియుందురు.

10 వశ్యవర్గః ॥

మేషరాశికి	సింహవృశ్చికరాశులు	వశ్యములు
వృషభరాశికి	కటక తులా రాశులు	॥
మిథునరాశికి	కన్యారాశి	॥
కటకరాశికి	వృశ్చిక ధనూ రాశులు	॥
సింహరాశికి	తులారాశి	॥
కన్యారాశికి	మీన మిథున రాశులు	॥
తులారాశికి	మకర కన్యారాశులు	వశ్యములు
వృశ్చికరాశికి	కర్కాటకరాశి	॥
ధనూరాశికి	మీనరాశి	॥
మకరరాశికి	మేష కుంభ రాశులు	॥
కుంభరాశికి	మేషరాశి	॥
మీనరాశికి	మకరరాశి	॥

ఫలం : శ్లో ॥ "వశ్యయోగాచ్ఛుభం ప్రోక్తం స్త్రీ రాశేః పురుషస్య చ"

తా ॥ స్త్రీ రాశికి పురుషరాశికి వశ్యయోగము కలుగట వలన శుభమని తెలియదగినది.

11. దినవర్గః ॥ శ్లో ॥ **కన్యాదివరబుక్షాస్తం గణయేన్నవభాజితమ్ ।**
శిష్టం సమంయది శుభం విషమంచేదరిష్టదమ్ ॥

ఫలం : తా ॥ వధూనక్షత్రం మొదలుకొని వరనక్షత్రం వరకు లెక్కించి 9చే భాగించగా శేషం 1. మృత్యువు, 2.ప్రేమ, 3. ఆపద, 4. సుఖం, 5. పీడ, 6. పశులాభం, 7. రోగప్రాప్తి, 8. ప్రజావృద్ధి, 9. శత్రువృద్ధిగాన సరిసంఖ్య శుభదాయకమనియు విషమ సంఖ్య అశుభదాయకము అనియు తెలియవలెను.

12. జాతివర్గః ॥

కటకరాశి	మీనరాశి	వృశ్చికరాశి	బ్రాహ్మణజాతి
సింహరాశి	ధనూరాశి	మేషరాశి	క్షత్రియజాతి
తులారాశి	మిథునరాశి	కుంభరాశి	వైశ్యజాతి
వృషభరాశి	కన్యారాశి	మకరరాశి	శూద్రజాతి

ఫలం : శ్లో ॥ **న దద్యాద్వర్ణ హీనస్య వర్ణశ్రేష్ఠాం తు కన్యకామ్**

తా ॥ వధూవరుల రాశులొకవర్గము కలవైయున్న శుభకరం. వరరాశికంటె వధూరాశి అధికవర్గము కలదైయున్న అశుభకరం, హీనరాశియైయున్న మధ్యము ఫలము అని తెలియదగియున్నది.

13. వేధావర్గః ॥ అశ్విని-జ్యేష్ఠ, భరణి-అనూరాధ, కృత్తిక-విశాఖ, రోహిణి-స్వాతి, ఆర్ద్ర-శ్రవణం, పునర్వసు-ఉత్తరాషాఢ, పుష్య-పూర్వాషాఢ, ఆశ్రేష-మూల, మఖ-రేవతి, పుబ్బ-ఉత్తరాభాద్ర, ఉత్తర-పూర్వాభాద్ర, హస్త-శతభిషం.

ఫలం : ఈ జంట నక్షత్రములు పరస్పర విరోధములు కలవి. చిత్త, మృగశిర, ధనిష్ఠ ఈ ద్విపాన్నక్షత్రములు మూడు అన్యోన్య విరోధములు కలవి గాన ఈ నక్షత్రముల జంటలలో నొకజంట దంపతుల జన్మనక్షత్రద్వయమై యుండెనని దంపతులకు సదా విరోధము సిద్ధమైయుండును.

14. పక్షివర్గః ॥ 1. గరుడ పక్షి, 2. పింగళపక్షి, 3. కాకి, 4. కోడి, 5. నెమలి. ఇవి అయిదు పక్షులు.

5 అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిరకు .... గరుడపక్షి అధిపతి

5 ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, మఖ, పుబ్బకు .... పింగళపక్షి అధిపతి

6 ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధకు .... కాకి అధిపతి

5 జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం .... కోడి అధిపతి

6 ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి .... నెమలి అధిపతి

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు, ఒక పక్షి ఆధిపత్యములోయున్న అన్యోన్యము ప్రీతికలవారై యుందురు. ఆ నక్షత్రములు వేరువేరు పక్షుల ఆధిపత్యములలోయున్న నిత్యము కలహము కలవారై యుందురు.

15. **రజ్జువర్గ ః ॥** అశ్విని, ఆశ్రేష, మఖ, జ్యేష్ఠ, మూల, రేవతి – ఈ ఆరు పాదరజ్జు నక్షత్రములు.
భరణి, పుష్యమి, పుబ్బ, అనూరాధ, పూ.షా, ఉ.భా. – ఈ ఆరు కటిరజ్జు నక్షత్రములు.
కృత్తిక, పునర్వసు, ఉత్తర, విశాఖ, ఉ.షా, పూ.భా. – ఈ ఆరు ఉదరరజ్జు నక్షత్రములు.
రోహిణి, ఆర్ద్ర, హస్త, స్వాతి, శ్రవణం, శతభిషం – ఈ ఆరు కంఠరజ్జు నక్షత్రములు.
మృగశిర, చిత్త, ధనిష్ఠ – ఈ మూడు శిరోరజ్జు నక్షత్రములు.

ఫలం : **శ్లో ॥ ఏకరజ్జుర్మృత్యుకరీ భిన్న రజ్జుశ్శుభావహా ॥**

తా ॥ స్త్రీ పురుష నక్షత్రములు, శిరోరజ్జువుయందున్న భర్తను, కంఠరజ్జువుయందున్న భార్యను, ఉదర రజ్జువుయందున్న కుమారులను నశింపజేయును. కటిరజ్జువుయందున్న దారిద్ర్యమును పాదరజ్జువుయందున్న వ్యభిచారమును కలుగచేయును అని తాత్పర్యము.

16. **యోగినీవర్గ ః ॥** 1. బ్రాహ్మణీ, 2. కౌమారీ, 3. వారాహీ, 4. సిద్ధా, 5. వైష్ణవీ, 6. మాహేంద్రీ, 7. చాముండీ, 8. మాహేశ్వరీ అను యెనిమిది దిక్పక్తులు కలవు.

బ్రాహ్మణి	:	తూర్పు	–	అశ్విని	ఆశ్రేష	అనూరాధ	పూర్వాభాద్ర
కౌమారీ	:	ఆగ్నేయం	–	భరణి	మఖ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర
వారాహీ	:	దక్షిణం	–	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి
సిద్ధా	:	నైఋతి	–	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ	
వైష్ణవీ	:	పడమర	–	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ	
మాహేంద్రీ	:	వాయవ్యం	–	ఆర్ద్ర	చిత్త	శ్రవణం	
చాముండీ	:	ఉత్తరం	–	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ	
మాహేశ్వరీ	:	ఈశాన్యం	–	పుష్యమి	విశాఖ	శతభిషం	

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక శక్తి నక్షత్రములలో యున్న యెడల అన్యోన్య ప్రేమ కలవారై యుందురు. భిన్న శక్తుల నక్షత్రములలో యున్న యెడల పరస్పరము కలహము కలవారై యుందురు.

17. లింగవర్గః ॥ భరణి, ఆర్ద్ర, ఆశ్రేష, మఖ, పుబ్బ, ఉత్తర, చిత్త, స్వాతి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, రేవతి – ఈ 14 నక్షత్రములు స్త్రీ లింగములు.

మృగశిర, మూల, శతభిషం – ఈ 3 నక్షత్రములు నపుంసక లింగములు.

అశ్విని, కృత్తిక, రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర – ఈ పది నక్షత్రములు పుంలింగములు.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఏకలింగము కలవైయున్న పరస్పరము ప్రేమకలవారైయుందురు. భిన్నలింగము కలవైయున్న పరస్పరము కలహము కలవారై యుందురు.

18. భూతవర్గః ॥ 5 పృథివీ – అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర 6 జలం – ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, మఖ, పుబ్బ 6 అగ్ని – ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ 5 వాయువు – జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం.

5 ఆకాశం – ధనిష్ట, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో నొకటి జలవర్గములోను మరియొకటి అగ్నివర్గములోను చేరిన వధూవరులకు మరణము సంభవించును. మిగిలిన నక్షత్రములు శుభకరంబులగును.

19. చంద్రయోగ వర్గః ॥

తూర్పు – ఇంద్రుడు	పాడ్యమి – నవమి	అశ్విని	ఆశ్రేష	అనూరాధ	పూర్వాభాద్ర	సూర్యః
ఆగ్నేయం – అగ్ని	విదియ–దశమి	భరణి	మఘ	జ్యేష్ఠ	ఉత్తరాభాద్ర	చంద్రః
దక్షిణము – యముడు	తదియ–ఏకాదశి	కృత్తిక	పుబ్బ	మూల	రేవతి	కుజః
నైఋతి – నిర్ఋతి	చవితి–ద్వాదశి	రోహిణి	ఉత్తర	పూర్వాషాఢ		బుధః
పశ్చిమం–వరుణుడు	పంచమి–త్రయోదశి	మృగశిర	హస్త	ఉత్తరాషాఢ		గురుః
వాయవ్యం–వాయువు	షష్ఠి–చతుర్ధశి	ఆర్ద్ర	చిత్త	శ్రవణం		శుక్రః
ఉత్తరం–కుబేరుడు	సప్తమి–పూర్ణిమ	పునర్వసు	స్వాతి	ధనిష్ఠ		శనిః
ఈశాన్యం–ఈశానుడు	అష్టమి–అమావాస్య	పుష్యమి	విశాఖ	శతభిషం		రాహుః

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములలో పురుషుని జన్మనక్షత్రము ఏ దిక్కున యున్నదో ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వారికిని, స్త్రీ జన్మనక్షత్ర మేదిక్కునయున్నదో, ఆ దిక్కునగల దినాధిపతిని, నక్షత్రాధిపతిని, గ్రహాధిపతిని, దిక్పతిని తెలుసుకొని వీరికిని, మిత్రత్వమున్న దంపతులకు మిత్రత్వమును, శత్రుత్వమున్న దంపతులకు శత్రుత్వమును, సమత్వమున్న దంపతులకు సమత్వమును ఉండునని తెలియవలెను.

20. గోత్రవర్గః ॥

మరీచిః	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి
అత్రిః	మృగశిర	ఆర్ద్ర	పునర్వసు	పుష్యమి
సిష్ఠః	ఆశ్రేష	మఖ	పుబ్బ	ఉత్తర
అంగిరాః	హస్త	చిత్త	స్వాతి	విశాఖ
పౌలస్త్యం	అనూరాధ	జ్యేష్ఠ	మూల	పూర్వాషాఢ
పులహః	ఉత్తరాషాఢ	అభిజిత్	శ్రవణం	ధనిష్ఠ
క్రతుః	శతభిషం	పూర్వాభాద్ర	ఉత్తరాభాద్ర	రేవతి

అశ్వన్యాది నాలుగు నక్షత్రములు మరీచి గోత్రమునకు చెందియున్నవి. మృగశీర్షాది నాలుగు నక్షత్రములు అత్రిగోత్రమునకు చెందియున్నవి. ఇటులనే పై నక్షత్రముల గోత్రములను కూడా తెలియవలెను.

ఫలం : వధూవరుల జన్మనక్షత్రములు ఒక గోత్రమునకు చెందియున్న యెడల వధూవరులు నిత్యము కలహము కలవారై యుందురు. భిన్న గోత్రములకు చెందియున్న యెడల శుభప్రదము.

ఈ పైన వివరింపబడిన వింశతివర్గములు వధూవరుల పొంతనములను గూర్చి ముఖ్యములైనవి. ఈ ఇరువది వర్గములయందు అనుకూల్యమును చూచి స్త్రీ పురుషులకు దాంపత్యమును సమకూర్చుట ఉత్తమోత్తమము అయియున్నది. ఇది దుర్లభము. అదృష్టాయత్తముకూడ అయియున్నది. మొదటి ఆరు వర్గములు వివాహ సమయమున ముఖ్యతరములనియు, మిగిలిన 14 వర్గములు అముఖ్యులైనను అభ్యుచ్చయములుగా కాలజ్ఞులు చెప్పుచున్నారు. గాన ఆ ఆరు వర్గముల యందు అనుకూల్యమును చూచి దాంపత్యమును నిర్ణయించుట ఉత్తమము.

శ్లో ॥ గ్రహమైత్రం ద్విజాతీనాం క్షత్రియాణాం గణస్తథా ।
కన్యాదూరం తు వైశ్యానాం శూద్రాణాం యోనివరే చ । ఇత్యాది.

తా ॥ ప్రమాణముచే బ్రాహ్మణులు గ్రహమైత్ర వర్గమును, క్షత్రియులు గణవర్గమును, వైశ్యులు స్త్రీ దీర్ఘ వర్గమును, శూద్రులు యోనివర్గమును నియతముగా విచారించి స్త్రీ పురుషులకు దాంపత్యమును నిర్ణయించవలెను. ఇతర వర్గములు అప్రధానములు అభ్యుచ్ఛయ సాధనములుగా భావించవలెను. ఇతర వర్గములు దేశభేదముచే ప్రత్యేకముగా ప్రాధాన్యము నొందుచూ సాఫల్యమును గడించుచునే యున్నవి. వైఫల్య మేమాత్రమును లేదు. అని సమయశాస్త్ర పారదృశ్యలు చెప్పుచున్నారు.

పంచక రహితమును చేయుట

పంచకము ప్రతిపదాది తిథులు, భానువారాది వారములు, అశ్విన్యాది నక్షత్రములు, మేషాది లగ్నములను జేర్చి ఆ సంఖ్యను తొమ్మిదితో భాగించగా మిగిలిన సంఖ్య ౧ మృత్యు, ౨ అగ్ని, ౪ రాజ, ౬ చోర, ౮ రోగ పంచకములు అనబడును. ఇవి అశుభములు. చోర రోగములు రాత్రియందును, రోగాగ్నులు పగటియందును, మృత్యువు దివారాత్రములయందును పనికిరానేరవు. అవసరమై ఆచరించవలసి వచ్చినప్పుడు 1–2–4–6–8 పంచకములకు క్రమముగా రత్నములు, చందనము, నిమ్మపండ్లు, దీపము, ధాన్యము దానము చేసిన రోగపరిహారమగును అని కొందరి మతము. శాక, గుడ, లవణ, సతిలబంగారము, బంగారము – వీటిని దానము చేయవలెనని కొందరి మతము.

పంచకరహితములో విశేషములు

సుముహూర్త నిర్ణయమునందు తిథి, వార, నక్షత్రలగ్నములు కాక ధ్రువకమును కూడా చేర్చిన పంచకమగును. అప్పుడు పంచకరాహిత్యమును చేయవలెను అని కొందరి మతము.

ధ్రువకమనగా -- శ్రుతిః బాణః పంచ వేద త్రీణి ద్వి చంద్రమాః ।
గగనేందు ద్వయం త్రీణి ధ్రువకంచే త్యమక్రమాత్ । ఇతి.

తా ॥ ధ్రువకసంఖ్య మేషమునకు 4 వృషభమునకు 5 మిథునమునకు 6 కటకమునకు 5 సింహమునకు 4 కన్యకు 3 తులకు 2 వృశ్చికమునకు 1 ధనుస్సుకు 0 మకరమునకు 1 కుంభమునకు 2 మీనం 3గా తెలియవలెను. పై నాలుగు సంఖ్యలలో ధ్రువక సంఖ్యను కూడా చేర్చి పంచకరాహిత్యము చేయవలెను.

వధూవర గుణమేళన చక్రము (వరుని నక్షత్రము)

వధూ నక్షత్రం	అశ్వి	భ	కృ 1	కృ 3	రో	మృ 2	మృ 2	ఆర్ద్ర	పున 3	పున 1	పు	ఆ	మ	పు	ఉఫ 1	ఉఫ 3	హ	చి 2
అశ్విని	28	33	28	18	21	22	26	17	18	22	31	27	21	26	17	11	9	13
భరణి	34	28	29	19	22	15	18	26	26	30	23	24	21	19	28	21	19	6
కృత్తిక1	27	27	28	17	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18
కృత్తిక3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23
రోహిణి	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20
మృగ 2	22	13	15	27	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13
మృగ2	27	18	21	18	25	20	28	33	31	19	10	15	24	20	28	30	34	21
ఆరుద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27
పున 3	19	26	22	19	23	24	32	24	28	16	23	16	22	27	21	23	24	25
పున3	21	28	23	20	24	25	19	10	14	28	35	28	15	20	14	18	18	20
పుష్య	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12
ఆశ్రేష	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	20	26
మఖ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	22	16	16	30	28	34	24	22	8
ఉ.ఫ1	18	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	26	14
ఉ.ఫ3	13	21	16	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24
హస్త	11	20	16	21	26	26	33	23	23	19	28	21	17	22	17	26	28	27
చిత్త 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28
చిత్త 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21
స్వాతి	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21
విశాఖ3	22	22	20	15	10	18	19	21	21	22	21	19	17	19	18	17	18	27
విశాఖ1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	13	19	28
అనూ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12
జ్యేష్ఠ	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25
మూల	12	20	24	19	13	14	21	15	12	8	17	24	25	19	9	13	13	27
పూ.షా	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11
ఉ.షా 1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	26	28	28	27	20
ఉ.షా3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17
శ్రవ	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	25	18
ధనిష్ఠ2	20	10	26	23	20	12	8	17	17	22	13	28	18	5	12	16	18	16
ధనిష్ఠ 2	20	11	26	30	27	19	10	19	19	14	5	20	25	11	19	17	21	18
శతభిషం	15	21	28	32	25	25	18	10	10	7	15	20	26	20	13	11	8	26
పూ.భా3	18	25	20	24	31	31	24	17	17	13	20	24	19	25	17	15	17	18
పూ.భా1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19
ఉ.భా	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9
రేవతి	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20

బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్రియులకు గణకూటమును, వైశ్యులకు రాశి లేక స్త్రీ దీర్ఘ కూటము.

వధూవర గుణ మేళన చక్రము (వరుని నక్షత్రము)

చి 2	స్వా	వి 3	వి 1	అనూ	జ్యే 2	మూ	పూ	ఉషా 1	ఉషా 3	శ్ర	ధ 2	ధ 2	శత	పూభా 3	పూభా 1	ఉభా	రే
22	26	22	19	26	15	13	27	24	26	24	21	21	15	16	14	24	26
14	29	22	19	17	19	21	20	27	28	26	19	10	20	14	22	16	28
27	15	19	16	20	26	24	19	14	15	10	25	25	27	19	17	19	11
22	10	14	21	25	31	20	13	9	14	10	23	29	31	23	20	22	14
19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
20	27	20	13	17	4	16	27	27	22	22	17	18	11	16	19	27	27
18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
20	27	20	19	26	10	8	20	21	28	27	21	12	7	11	17	25	25
11	26	11	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
25	11	16	15	20	26	22	16	8	12	13	27	18	18	12	18	20	12
25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
17	26	17	24	32	19	10	27	28	22	20	11	18	12	16	15	26	24
16	25	16	18	27	13	15	28	29	26	25	16	10	14	14	18	29	27
19	36	17	19	36	12	14	26	27	23	24	19	19	7	14	19	27	27
20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	19	20	13
34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
23	8	17	28	27	31	23	17	9	12	12	27	27	26	22	21	18	9
7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
20	17	20	31	30	28	15	17	17	20	20	25	25	18	11	9	21	21
27	21	27	24	26	16	28	27	25	15	15	21	25	11	11	17	25	27
11	26	19	18	18	19	27	28	34	24	23	8	15	22	29	32	23	32
20	19	12	11	25	19	25	34	28	18	15	15	22	22	28	31	32	23
24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	32	23
25	23	16	14	28	23	17	25	15	24	28	30	20	18	23	32	31	24
24	26	30	28	14	28	21	9	16	25	21	28	18	23	21	26	15	22
19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	7	14
26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	9	17	16
19	28	21	21	27	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
12	20	14	21	27	11	15	31	30	28	30	25	17	7	16	28	33	30
3	19	12	19	20	22	24	22	31	29	29	14	6	16	21	33	28	34
13	11	5	12	27	22	27	30	21	19	22	22	14	16	18	29	33	28

శూద్రులకు యోని పొంతనము శుభ యుక్తమై ఉండి 10 గుణములకు పైన వచ్చిన వివాహమునకు శుభము.

తారాబలమును చూచుట

శ్లో ॥ జన్మ నక్షత్రమారభ్య నిత్యభాంతం చ గణ్యతే ।
నవసంఖ్యాహృతంభాగం నవతారాః ప్రకీర్తితా ॥
జన్మభం దేహనాశాయ సంపత్సంపద ఏవ చ ।
విపచ్చ కార్యనాశాయ క్షేమం క్షేమకృతేభవేత్ ॥
ప్రత్యక్చ కార్యనాశాయ సాధనం కార్యసాధనే । నై ధనం
నిధనే ఉ_పిప్యాన్మిత్రం చ సుఖసంపది ।
పరమమైత్రం సుఖే వింద్యాత్తారాబలమితి క్రమాత్ ।

తారాబలము : జన్మనక్షత్రము, (లేక నామనక్షత్రము) మొదలు దిన నక్షత్రమువరకు ఎంచి ఆ సంఖ్యను తొమ్మిదిచే భాగించగా మిగిలిన సంఖ్య ౧ జన్మతార, ౨ సంపత్తార, ౩ విపత్తార, ౪ క్షేమతార, ౫ ప్రత్యక్తార, ౬ సాధనతార, ౭ నైధనతార, ౮ మిత్రతార, ౯ పరమ మైత్రతార.

పై చెప్పబడిన తొమ్మిది తారలలో జన్మతారవలన దేహనాశమును, సంపత్తారవలన సంపదయును విపత్తారవలన, కార్యనాశమును, క్షేమతారవలన క్షేమమును, ప్రత్యక్తార వలన కార్యహానియు, సాధనతార వలన కార్యసాధనమును, నైధనతార వలన మరణమును, మిత్రతారవలన సుఖ సంపద్వృద్ధియు, పరమ మైత్రతార వలన దేహసౌఖ్యమును కలుగును.

శుభతారలు : సంపత్ – క్షేమ – సాధన – మిత్ర – పరమమైత్రములు ॥

అశుభతారలకు దానములు : జన్మతారకు శాకము – విపత్తారకు గుడము – ప్రత్యక్తారకు లవణము, నైధనతారకు తిలసహిత కాంచనము, అశుభ తారల యందు మిక్కిలి క్రూరకాలము – జన్మతారయందు 3 పాదము, విపత్తారయందు ౧ పాదము, ప్రత్యక్తారయందు ౪ పాదము, నైధనతారయందు ౨ పాదము.

శ్లో ॥ ప్రథమే ప్రథమం త్యాజ్యం ద్వితీయేతు తృతీయకం ।
తృతీయే పంచమంత్యాజ్యం నైధనం త్రిషువర్జయేత్ ॥

తా ॥ పరిగణనమున 1 – పర్యాయము జన్మతారయు, 2 – వ పర్యాయము విపత్తారయు, 3 – వ పర్యాయము ప్రత్యక్తారయు, మూడు పర్యాయములయందు నైధనతారయు పనికిరానేరవు.

చంద్రబలమును చూచుట

చంద్రబలము ॥ జన్మరాశి (లేక నామరాశి) మొదలు ౧ – ౩ – ౬– ౩– ౧౦ – ౧౧ రాశులయందు చంద్రుడు శుభుడు. ౨– ౪– ౫– ౮– ౧– ౨ రాశులయందు అశుభుడు. శుక్లపక్షమున ౨౫౯ రాశులయందును, కృష్ణపక్షమున ౪– ౮– ౧– ౨ రాశులయందు శుభుడు.

1. **వివాహమునకు తగిన వయస్సు :** పురుషునకు 21వ సం॥ నుండి తదుపరి బేసి సంవత్సరములు, కన్యకు 18వ సం॥ నుండి సరి సంవత్సరములందునా వివాహమునకు యుక్తవయస్సుగా చెప్పబడినవి.
2. **వధూవరులకు చూడవలసిన నాడీకూటమి :** అశ్విని మొదలు మూడు వ్రేళ్ళయందు మూడేసి చొప్పున లెక్కించగా వధూవరుల నక్షత్రములు ఒకే వ్రేలిపైకి రారాదు. వచ్చినచో అశుభమందురు.
3. **రాశికూటమి :** వధువు జన్మరాశి మొదలు – వరుని జన్మరాశి వరకు గణించగా – వరుని రాశి 7వ దైన శుభము. వధూవరుల రాశులు రెండూ ఒకటే అయిన శుభము. వధువురాశికి వరుని రాశి 3, 4, 5, 10, 11 యగుట–వరుని రాశికి వధువురాశి 3, 4, 9, 10, 11 యగుట శుభము.
4. **గ్రహమైత్రి :** వధూవరుల జన్మనాశాధిపతులు ఒకరే అయినను, మిత్ర అధిమిత్రసములైనను శుభము. శత్రువులైన అశుభము.
5. **స్త్రీ దీర్ఘకూటము :** వధువు నక్షత్రము నుండి 27 నక్షత్రములను 3 నవకముల క్రింద తొమ్మిదేసి చొప్పున వేసుకొనవలెను. అందు వరుని నక్షత్రము మొదటి నవకములో పడినచో కలహము. రెండవ నవకమందైన సామాన్యము. 3వ నవకమైన శుభము. వధువు నక్షత్రమునకు వరుని నక్షత్రము 13 నక్షత్రములపైన ఉన్నచో శుభమేనని కొందరు చెప్పియున్నారు.
6. **గణకూటము :** అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి – ఇవి దేవ గణములు. భరణి, రోహిణి, ఆరుద్ర, పుబ్బ, ఉత్తర, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర – ఇవి మనుష్య గణములు. కృత్తిక, ఆశ్రేష, మఖ, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, ధనిష్ఠ, శతభిషం – ఇవి రాక్షసగణములు. వధూవరుల నక్షత్రములు ఒకే గణమందుండినచో మంచిది. వరుని నక్షత్రము దేవగణము, వధువు తార మానవ గణమైనను మంచిదే. వధువుతార రాక్షసగణమై వరుని తార ఇతర గణములందున్నచో ఆ సంసారము కష్టతరము.

   ఈ పొంతనములు మేనరికము విషయములో చూడనక్కరలేదు.
7. **త్రిజ్యేష్ఠ :** వివాహమున వధూవరులకు త్రిజ్యేష్ఠ శబ్దము రాకూడదు. అనగా – వధూవరులిరువురకు జ్యేష్ఠ సంతానములై జ్యేష్ఠమాసముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని కారాదు. అట్లే ఇరువురకు జ్యేష్ఠ జన్మనక్షత్రమై – ఒకరు జ్యేష్ఠలేనచో త్రిజ్యేష్ఠ యగును. ఒకరి జన్మతార జ్యేష్ఠయై, ఇరువురును జ్యేష్ఠ జన్ములైన అదియు త్రిజ్యేష్ఠయే. అట్లే ఒక జన్మతార జ్యేష్ఠయై, మరొకరు జ్యేష్ఠులై, జ్యేష్ఠ మాసమైననూ త్రిజ్యేష్ఠయే. ఈ విధముగా చూచుకొని – త్రిజ్యేష్ఠను తప్పనిసరిగా వదిలివేయవలెను. జ్యేష్ఠులనగా స్త్రీ పురుష సంతానములలో తొలిసారిగా లెక్కించవలెను. వీరికన్న ముందరి వారు ఎవరైనను మృతులైనచో – బ్రతికినవారిలో జ్యేష్ఠులుగా లెక్కించరాదు.
8. **పెండ్లి ముహూర్తమునకు కుజాష్టమ దోషం :** వధూవరులిరువురకు కుజదోషమున్న శుభమే గాని – వివాహ ముహూర్తమునకు మాత్రము కుజుడు అష్టమమందుండరాదు. ఆ ముహూర్తం నిషిద్ధం.

9. **సగ్రహ చంద్ర దోషము :** చంద్రుడితర గ్రహములు వేనితోనూ కల్సియుండరాదు. ఏలననగా – ముహూర్త సమయమునకు చంద్రుడు రవితో కలిసినచో దరిద్రము, కుజుని కూడిన మృత్యుభీతి, బుధ సంబంధీకుడైన సంతానహీన కష్టములు, గురు సంయోగమున ధననష్టాదులు, శుక్రసంపర్కంవల్ల భార్యా విరోధము – ఎడబాటు, శనితో కలయికవలన దరిద్రము కలుగును. అందుచే చంద్రుడు ఏ గ్రహముతోటీ కలవకుండునట్లు చూడవలెను.

10. **జామిత్రస్థానం :** ముహూర్త లగ్నమునకు సప్తమ స్థానము శుద్ధిగా ఉండవలెను. వివాహముహూర్తమునకిది అత్యంత ప్రధానం.

11. **పాప షడ్వర్గు :** లగ్న, హూర, ద్రేక్కాణ, నవాంశ, ద్వాదశాంశ, త్రింశాంశాధిపతులు – శుభగ్రహయుతులైగాని – శుభస్థానములందుగాని యుండవలెను. పాపస్పర్శ మహాదోషము.

12. **రిః ఫచంద్ర దోషం :** వివాహ ముహూర్త లగ్నమునకు 1-6-8-12 స్థానములలో చంద్రుడున్నచో అది చెరుపు చేయును.

13. **శుభతిథులు :** ఉభయపక్షములందలి 2, 3, 7, 10 తిథులును, శుక్ల 11, 12, 13, 15 బహుళ పాడ్యమి తిథులును శ్రేష్ఠములు. ఉభయ పక్షములలోని 4, 6 తిథులు – శుక్ల 8, 9 తిథులు రెండవ మతము.

14. **శుభవారములు :** బుధ, గురు, శుక్రవారములు శ్రేష్ఠము. తప్పని సరియైనప్పుడు శని, ఆదివారములు కూడా అంగీకరింపబడుచున్నవి. మంగళవారము నిషిద్ధము. దూష్యము. సోమవారము పునర్వివాహప్రదము. కావున సోమ, మంగళ వారములలో పెండ్లి తలపెట్టరాదు.

ఆదివారాదిగా వార కార్యములు

ఆదివారము : మంత్రోపదేశములకు, ఉల్లి, మిర్చి, పొగాకు వంటి తోటలు వేయుటకు, డాక్టర్లను సంప్రదించుటకు, ఔషధములు సేవించుటకు, రవిరత్నమైన కెంపుటుంగరమును ధరించుటకు, ఉత్తరదిక్కు ప్రయాణమునకు, ప్రభుత్వ సంబంధ వ్యక్తులను కలిసికొనుటకు.

సోమవారము : వెండి వస్తువులను ఉపయోగించుట లేదా కొనుట, నీటి సంబంధ కార్యములు ప్రారంభించుటకు, ముత్యమున్న వుంగరమును ధరించుటకు, తెల్లని వస్తు – వస్త్రాభరణములు ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణమునకు.

మంగళవారము : ధైర్యసాహస కార్య ప్రయత్నములకు, కోర్టు, రెవెన్యూ వంటి వ్యవహారములు నడుపుటకు, యుద్ధ విద్యలు, నృత్యవిద్యలు అభ్యసించుటకు, రక్షణశాఖ యందు చేరుటకు, పగడపు ఉంగరమును ధరించుటకు, తూర్పు దిక్కు ప్రయాణమునకు.

బుధవారము : నూతన వ్యాపార వ్యవహార ప్రయత్నములకు, వ్యాకరణ సంబంధ విద్యాప్రవేశములకు, జ్యోతిష విద్యారంభమునకు, గణితశాస్త్రము నేర్చుకొనుటకు, సంగీత చిత్ర, కళారంభమునకు, పచ్చ పొదిగిన ఉంగరమును ధరించుటకు, పడమర దిక్కుగా ప్రయాణము చేయుటకు.

గురువారము : అక్షరాభ్యాసమునకు నూతన విద్యా ప్రవేశమునకు, దైవ సంబంధ యజ్ఞయాగాది క్రతువులు జరుపుటకు, తీర్థయాత్రలు చేయుటకు, దేవతా, గురు పూజలకు, పుష్యరాగమున్న ఉంగరమును ధరించుటకు, పడమర దిక్కు ప్రయాణమునకు.

శుక్రవారము : నూతన వస్తు – వస్త్రాభరణములను ధరించుటకు మరియు స్త్రీ పురుష సంబంధ శృంగార కార్యములకు, రాజకీయ రంగ ప్రవేశమునకు, కావ్య, నాటక రచనా వ్యాసంగములకు, కళాసంబంధ కార్య ప్రయత్నములకు, వజ్రపుటుంగరమును ధరించుటకు ఉత్తరదిక్కు ప్రయాణమునకు.

శనివారము : లోహ సంబంధ పనులకు, ఆయుధ నిర్మాణములు వంటివి చేయుటకు, శనిదోష పూజా కార్యక్రమములు నిర్వహించుటకు, నీలపుటుంగరమును ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణమునకు.

ఏల్నాటి శని ప్రభావము



జన్మరాశికి – 12, 1, 2 రాశులలో శని సంచరించుటనే ఏల్నాటి శని యందురు. ఒక్కొక్కరాశిలో $2\frac{1}{2}$ సం॥రముల చొప్పున మొత్తం $7\frac{1}{2}$ సం॥రములు దోషమగును. 12వ రాశిలోనికి రాగానే ధనవ్యయముపై దెబ్బతీయును. దరిద్రము, ఇంటిపోరు, కష్టములు, మానహాని, వ్యవహార చిక్కులు కలుగును. జన్మ (1) రాశిలోనికి రాగానే గతంలో మిగిలిన దేమైనా వుంటే అది కూడా ఖర్చు చేయించి శరీరమును బాధించును. బంధు అరిష్టము, కళత్రపీడ, గుర్తించలేని వ్యాధులు, మతి భ్రమణం, కళాకాంతులు లేకపోవుట కలిగించును. 2వ రాశికి రాగానే – ఎనలేని ఆశలు కల్పించును. కాని నిందలుపడుట, నిత్యదుఃఖము కలుగును. మానసికముగా క్రుంగదీయును. 3వ రాశిలోనికి ప్రవేశించగానే సర్వ శుభములూ కలిగించును. 12, 1, 2 రాశులలో శని సంచారమిట్లుండును.

	సం॥	నె	రో
1.	0	3	10
2.	1	1	00
3.	1	8	10
4.	1	4	20
5.	1	1	10
6.	0	10	00
7.	0	6	20
8.	0	6	20
	7	6	00

ముఖమునందు – హాని, పీడ
దక్షిణభుజము – జయం, లాభం
పాదములు – త్రిప్పట, బెంగ, అశాంతి
హృదయస్థానం – ధనప్రాప్తి, గౌరవం
వామభుజం – రోగము, దుఃఖము
శిరోభాగం – సంతోషం, లాభం
కన్నులు – మర్యాద, మన్నన, సంతోషం
గుదము – గొప్ప దుఃఖం, మానహాని

మొత్తంమీద శని సంచారవేళ 'గురుబలం' కొంత ఉపయుక్తమౌతుంది. ఏది యేమైనా ఈ $7\frac{1}{2}$ సంవత్సరాలు, శనిస్తోత్రం, జపం, దాన, ధ్యాన – శాంత్యాదులు, మృత్యుంజయ మంత్రజపం చేయాలి. శని పీడా పరిహారార్థమై తూ ॥ గో ॥ జిల్లా – కొత్త పేట తాలూకా – 'మందపల్లి' గ్రామమందు వెలసియున్న శ్రీ శనీశ్వరస్వామి వారికి తైలాభిషేకము, హోమాదులు జరుపుట శ్రేయస్కరం.


మరీ చిక్కులు పడేవారు తంత్ర శాస్త్రం ప్రకారం కాలిమట్టి, పాతమేకు, గ్రహించి నల్లగుడ్డలో శనీశ్వరమంత్రం లిఖించి అచ్చట కాల్వలో విడువవలెను. నల్ల బ్రాహ్మణునిచే నువ్వులు, నూనె, బెల్లము, నవధాన్యాలు మున్నగు పదార్థాలు అభిషేకమునకు వినియోగించవలయును.

అమృతాది యోగములు

నక్షత్రము	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ	అమృ	సిద్ధ
భరణి	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ
రోహిణి	సిద్ధ	అమృ	అమృ	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ
మృగశిర	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
ఆర్ద్రా	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
పునర్వసు	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్యమి	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ
ఆశ్లేష	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ
మఖ	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	అమృ
పూ.ఫల్గుణి	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
ఉ.ఫల్గుణి	అమృ	సిద్ధ	అమృ	అమృ	మృత్యు	సిద్ధ	మృత్యు
హస్త	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు
చిత్త	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు
స్వాతి	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	అమృ
విశాఖ	మృత్యు	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అనూరాధ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
జ్యేష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	ప్రబ	మృత్యు	సిద్ధ
మూల	అమృ	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ	సిద్ధ
పూ.షాఢ	సిద్ధ	ప్రబ	సిద్ధ	అమృ	సిద్ధ	ప్రబ	సిద్ధ
ఉ.షాఢ	అమృ	మృత్యు	ప్రబ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శ్రవణం	అమృ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ
ధనిష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	ప్రబ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శతభిషం	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ
పూ.భాద్ర	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు
ఉ.భాద్ర	అమృ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
రేవతి	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	ప్రబ

అమృ - అమృతయోగము
ప్రబ - ప్రబలారిష్టము
సిద్ధ - సిద్ధ యోగము
మృత - మృత్యుయోగము

శాంతి నక్షత్రములు



అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, ఆర్ద్ర, పుష్యమి, అశ్లేష, మఘ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పూ.షాఢ, పూ.భాద్ర, రేవతి. ఈ 18 శాంతి తారలు. వీనిలో జ్యేష్ఠ, మూల మిక్కిలి దోషతారలు. జ్యేష్ఠ చివరి 4 ఘ॥లు, మూల ప్రారంభమందలి 4 ఘడియలు అత్యంత దోషము. పుష్యమి 2వ పాదం కర్కాటక లగ్నం - పూర్వాషాఢ 3వ పాదం ధనుర్లగ్నం - చిత్త 2వ పాదం కన్యాలగ్నం, ఉత్తర 1వ పాదం సింహలగ్న మందు పగలు పుత్రజననం తండ్రికి, రాత్రి బాలికాజననం తల్లికి గండము.

మరియు, బహుళ చతుర్దశి, అమావాస్య, సంధ్యాకాలం, గ్రహణ సమయం వర్జ్యదుర్ముహూర్తము లందు - తల్లీ తండ్రి సోదరులు - వీరి నక్షత్రములందు జననమైన మిక్కిలి దోషము, తప్పక శాంతులు జరపాలి.

నవవిధ శాంతులు

దుష్టనక్షత్రములందు స్త్రీలు రజస్వలలైనప్పుడు, గండ నక్షత్రములలో శిశుజననమైనప్పుడు జరుపవల్సిన శాంతి 9 విధములు. అవి దిగువనిస్తున్నాము. శాంతికిగాను తొమ్మిది పనులు చేయాలి.

1. **తైలావలోకనం :** కంచు లేదా మట్టిపాత్రలో తగినంత మంచినూనెపోసి అందులో పగడం - ముత్యం వుంచాలి. ఒకచోట ఉప్పు గుట్టగా పోసి - ఈ పాత్రను దానిపై వుంచి, ముందుగా గణపతిని పూజించి, అనంతరం తైలపాత్రను పూజించాలి. తదనంతరం - ఆ తైలంలో ఒకరి ముఖం ఒకరు చూసుకోవాలి.

2. **రుద్రాభిషేకం :** నక్షత్రం యొక్క దోష బలాన్ని బట్టి ఈ తంతు జరపాలి. అలాగని అతి ఖర్చులకు పోనవసరం లేదు. శక్తిమేరకు ముగ్గురుగాని, అయిదుగురుగాని, ఏడుగురుగాని, తొమ్మండుగురుగాని, పదకొండుగురుగాని, బ్రాహ్మణులను, యథాశక్తి నియమించి రుద్రన్యాసయుక్తముగా 11 పర్యాయములు శివాభిషేకము పూజ చేయించాలి. తదుపరి ఆ బ్రాహ్మణులను భోజన, తాంబూల, దక్షిణలచే సంతోషింపజేసి వారి ఆశీస్సులను పొందాలి.

3. **సూర్యనమస్కారములు:** ఒంటికాలిపై నిలిచి - అరుణ మంత్రమును 108 పర్యాయములు జపించుచు చేయు నమస్కారమునకు సూర్య నమస్కారమని పేరు. దీనికి ఒకరుగాని, ముగ్గురుగాని, 5గురుగాని బ్రాహ్మణులను నియమించాలి.

4. **మృత్యుంజయ జపం :** దీనినే అపమృత్యుహరం అంటారు. యథాశక్తి బ్రాహ్మణులను నియమించి - లక్షసార్లు మృత్యుంజయ మంత్రజపం చేయించటం సాంప్రదాయం. తద్వారా అన్ని విధములైన అపమృత్యుదోషాలు తొలగిపోతాయి.

5. **నక్షత్ర జపం :** 27 గురు బ్రాహ్మణులను నియమించి - ఒక్కొక్క నక్షత్రమునకు 108 నుండి 1008 పర్యాయములు శాంతి మంత్రము జపించాలి.

6. **నవగ్రహ జపం :** నవగ్రహములకు 9 మంది విప్రులచే ఆయా శాంతి నిర్ణీత మంత్రములను జపించాలి.

7. **హోమము :** నవగ్రహముల పేరిట తగు హోమము (అగ్నిపూర్వకంగా) చేయించాలి.

8. **సువాసినీ పూజ :** శక్తిననుసరించి, తగినంత మంది ముత్తైదువలకు భోజన తాంబూలాదులిచ్చి పువ్వులు, పండ్లను సమర్పించి, నమస్కరించి వారి ఆశీస్సులు పొందాలి.

9. **ఈ ఎనిమిదింటి అనంతరం :** తగుమంది బ్రాహ్మణులకు సమారాధన చేయాలి. ఈ తొమ్మిది అంగములతో చేసినదీ - శాంతియనబడును. తద్వారా సర్వనక్షత్ర, గ్రహదోషములు - అపమృత్యు భయములు తొలగి సుఖశాంతులు లభిస్తాయి.

మాసాధిపతులు - దైవనామాలు



మాసము	మగ శిశువు	ఆడశిశువు
1. చైత్రము	కృష్ణ	భూదేవి
2. వైశాఖము	అనంత	కళ్యాణి
3. జ్యేష్ఠము	అచ్యుత	సత్యభామ
4. ఆషాఢము	చక్రి	పుణ్యవతి
5. శ్రావణము	వైకుంఠ	రూపవతి
6. భాద్రపదము	జనార్దన	ఇందుమతి
7. ఆశ్వయుజము	ఉపేంద్ర	ఇంద్రావతి
8. కార్తీకము	యజ్ఞేశ్వర	లక్ష్మి
9. మార్గశిరము	వాసుదేవ	వాగ్దేవి
10. పుష్యమి	హరనాథ	పద్మావతి
11. మాఘము	గోవింద	శ్రీదేవి
12. ఫాల్గుణము	పుండరీకాక్ష	సావిత్రి

ప్రయాణమునకు శుభసమయములు



శుభతారలు : అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, రేవతీ నక్షత్రములు శ్రేష్ఠములు. రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషం మధ్యమములు. తక్కిన తారలు నిషిద్ధములు. మంచి నక్షత్రములందు వార శూలలూ, ఆనందాదియోగములూ చూచుకొని ప్రయాణించాలి. ఉభయ నక్షత్రములందలి 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు మరియు కృష్ణ 1 మంచివి.

శుభవారములు : తూర్పునకు మంగళవారం, దక్షిణమునకు సోమ, శనివారాలు, పడమరకు బుధ, గురువారాలు, ఉత్తరమునకు ఆది, శుక్రవారాలు మంచివి.

ప్రయాణమునకు కూడని తిథి వార శూలలు

దిక్కు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు
తూర్పు	1-9	శని-సోమ	జ్యేష్ఠ-ధనిష్ఠ	తుల-కుంభం
ఆగ్నేయం	3-11	శని-గురు	....	మకరం
దక్షిణం	5-13	గురు	శ్రవణం-అశ్విని	మీనం-వృశ్చికం
నైఋతి	4-12	సోమ-శుక్ర	...	కర్కాటకం
పడమర	6-14	ఆది-శుక్ర	రోహిణి-పుష్యమి	ధనుస్సు-సింహం
వాయవ్యం	7-15	ఆది-మంగళ	....	మేషం
ఉత్తరం	2-10	బుధ-మంగళ	పుబ్బ-హస్త	కన్య, వృషభం
ఈశాన్యం	8-30	బుధ	......	మిథునం

పై చక్రమందు చెప్పబడిన శూలలలో ప్రయాణము చేయరాదు. మరియు ఏకాదశీ సోమవారం, ద్వాదశి శనివారం, షష్ఠీ గురువారం, తదియ బుధవారం, అష్టమీ శుక్రవారం, నవమి ఆదివారం, పంచమీ మంగళవారం - ఇవి దగ్ధయోగములు. కావున ఈ రోజులలో అస్సలు ప్రయాణము చేయరాదు.

కొత్తకాపురం

ఆడపిల్లలను క్రొత్తగా కాపురమునకు పంపుటకు ఆది, మంగళ, శుక్ర వారములు పనికిరావు. పునర్వసు నక్షత్రము దోష భూయిష్టము.

నిర్ఘ్య విషయములు


నిషిద్ధకాలములందు తప్పనిసరి ప్రయాణమైనచో ఆదివారం బంగారమును, సోమ-వస్త్రం, మంగళ-ఆయుధం, బుధ-పుస్తకం, గురు-గొడుగు-టోపీ-తలపాగాలలో ఒకటి, శుక్ర-చెప్పులు లేదా వాహనం, శని - కంఠమున ధరించు వస్తువును ప్రయాణ మార్గములో ఎవరి ఇంటనైనా నిర్ఘ్యముంచుకొని-అవసరవేళ శుభ శకునమున ప్రయాణమై వెళ్ళవచ్చు.



మహిళలకు శుభాశుభ ముహూర్తములు


ప్రథమ రజస్వలా విషయములు

1. **శుభతారలు :** ఈ విషయములో నక్షత్ర బలమునకు పట్టు ఎక్కువ. దోష నక్షత్రమైనచో అధికశాంతి చేయించాలి. అశ్వి, రో, మృ, ఆర్ద్ర, పుష్య, ఉత్తరాత్రయ, చి, స్వా, వి, అనూ, మూ, శ్ర, ధ, శత, రేవతి మంచివి. భర్త యొక్క జన్మనక్షత్రము అమితహాని. వివాహాలకు వరుని జన్మతారను, వధువు ప్రథమ రజస్వలా తారనూ పరిశీలించి తీరాలి.
2. **శుభతిథులు :** 3, 5, 7, 10, 11, 13, 15 శుభం. తక్కిన వాటికి శాంతి.
3. **శుభవారములు :** గురు, శుక్ర మంచివి. సోమ, బుధ, సామాన్య శాంతి. ఆది, మంగళ, శనివారములు అధిక శాంతి.
4. **శుభలగ్నములు :** వృష, మిథు, కర్కాటక, కన్యా, తులా, ధనూ, మీనలగ్నములు మంచివి. తక్కినవి చెడ్డవి. అయినప్పటికినీ లగ్నము శుభబలయుతమైనచో సామాన్య శాంతి చాలును.
5. **వేళావిశేషములు :** ప్రాతః కాల చిరసౌభాగ్యం, ఉషర్వేళ సౌభాగ్యలోపం, పుర్వాహ్నం పుణ్యక్షేత్ర దర్శనం, మధ్యాహ్నం ధనవతి, పుత్రవతి, సాయంత్రం జారగుణం - సంధ్యలు చెడుప్రవర్తన, అర్ధరాత్రి బాల్యవైధవ్యం, సమయాన్ని బట్టి శాంతులు జరపాలి.
6. **రాత్రి శంక :** రాత్రివేళ రజస్వలయైనచో ఆ రాత్రిని 3 భాగాలు చేయగా తొలి రెండు భాగములు పూర్వ దినము, మలిభాగము పరదినము.
7. **దుస్తులు :** చిరుగుల్లేనివీ, మంచివీ, శుభ్రమైనవీ, గట్టివీయైన వస్త్రాల్లో ప్రథమ రజస్వలయగుట క్షేమం. దుస్తుల రంగులను బట్టి ఫలితములు వేరుగా ఉంటాయి. తెల్లటి వస్త్రములు సర్వశుభప్రదములు.



8. **నూతన వస్త్రాభరణములు ధరించుట :** సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. మంగళ వారము కీడు, అశ్వి, హ, చి, స్వా, వి, అనూ, ధనిష్ఠ, శ్రవ, రేవతి తారలు మంచివి. ఉత్తరాత్రయం, పుష్య, పున తారలు చెడ్డవి, చెడ్డ నక్షత్రాలున్న రోజున, మంగళవారం నాడు - కొత్తబట్టలూ, నగలూ ధరించకూడదు.
9. **కన్యలు ముక్కు కుట్టించుకొనుటకు :** అశ్వి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, శ్ర, ధ, రేవతీ తారలందు - శుక్లపక్ష 2, 3, 5, 7, 10 తిథులలో సోమ, బుధ, గురు శుక్రవారములందు ఉదయం క్షేమం.
10. **క్రొత్తగా కాటుక వాడుటకు :** ఆది, శుక్ర, శనివారములును అశ్వి, చి, స్వా, వి, అనూ, ధని, రేవతీ తారలును మంచివి.

శుభకార్యములకు శుభసమయములు



1. **వివాహనిశ్చయ తాంబూలములకు :** శుక్లపక్షంలో 11, 13, 15 తిథులు, ఉభయ పక్షములలోనూ 2, 3, 5, 7, 10 తిథులు, - ఆది బుధ, గురు, శనివారములును మంచివి. అశ్విని, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం - ఈ నక్షత్రాలలో లగ్నమునకు 5 - 9 స్థానములలో పాపగ్రహములు లేనప్పుడు నిశ్చయ తాంబూలములు పుచ్చుకొనవలెను.

2. పెండ్లికొడుకు, పెండ్లికుమార్తెను చేయుటకు : మంచి తిథులతో కూడిన ఆ, బు,గు, శని వారములును పున, పుష్య, అశ్వి, అనూ, హ, చి, స్వా, శ్రవ, ధనిష్ఠ మంచివి. లగ్నాత్తు 5 – 9 స్థానములు శుద్ధిగా యుండవలెను.






3. వివాహమునకు శుభవేళలు : మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసములు శ్రేష్ఠం. మార్గశిర, కార్తీక మాసములు మధ్యమం. చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ, పుష్యమాసములు అధమములు.

శుక్లపక్షంలో 2, 3, 5, 7, 9, 10, 13, 14, 15 తిథులు, బహుళపక్షంలో 1, 2, 5, 7, 9, 10 తిథులు బుధ, గురు, శుక్రవారములు మంచివి. రోహిణి, మృగశిర, మఖ, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతీ నక్షత్రములూ – మేష, వృషభ, మిథున, సింహ, కన్య, తుల, ధనుర్మీన లగ్నములు శుభప్రదములు. మిగిలిన లగ్నములలో చేయరాదు. సప్తమశుద్ధి ప్రధానము. ముందుగా కుమారునకు ఉపనయనము చేయవలెను. పిదప కుమార్తెకు పెండ్లి చేయవలెను. ఏకోదరులకు ఆరునెలలలో పునః వివాహము చేయరాదు. కాని ఫాల్గుణ మందు ఒకరికిని, మీనేతర చైత్రమాస మందొకరికిని పెండ్లిచేయవచ్చును. అష్టమ శుద్ధిని కూడా చూడవలెను. కూతురుకు, కొడుకుకు ఒకే లగ్నంలో పెండ్లి చేయకూడదు.


4. పెండ్లిపీట : 5'' వెడల్పు, 6''ఎత్తు, 37'' పొడవు వుండాలి.



5. గర్భాదానం : ఈ తంతు రాత్రే జరపాలి. లగ్నంలో కాని, అష్టమంలో గాని గ్రహాలు వుండకూడదు. గురు చంద్ర శుక్రులు బలంగా వుండాలి. పంచపర్వాలు, శ్రాద్ధదినాలు పనికిరావు. వృషభ, కర్కాటక, కన్యా, తులా ధనుర్మీనలగ్నాలు మంచివి. సోమ, బుధ, గురు, శుక్రవారములు – 2, 3, 5, 7, 10, 13 తిథులు మంచివి. రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, ధని, శతభిష తారలు మంచివి. కానీ అవి వధూవరులలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు.

6. నిషేకం : 2, 3, 5, 7, 10 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు లగ్నశుద్ధి గల వృషభ, మిథున, కన్యా, తులా, ధనుర్మీన లగ్నాలు – అశ్వి, రోహి, ఉత్తరాత్రయం, హస్త, స్వా, అనూ, శ్రవ, శతభిషా తారలు శ్రేష్ఠం. సంధ్యావ్రత, శ్రాద్ధ పర్వదినములు, పగటి వేళలు పనికిరావు.

7. వివాహానికి మృతాశౌచ శంక : జ్ఞాతులు మరణించిన 1, సోదరులును పుత్రులు గాని మరణించిన $1\frac{1}{2}$, భార్య మరణించినచో 3, తల్లి మరణించిన 6 నెలలు, తండ్రి గతించిన 12 నెలలూ వదలి పెండ్లాడవచ్చును.



8. నవవధువు గృహప్రవేశం : పెండ్లి అయిన ఆరవ రోజు నుండి 16వ రోజు లోపల గృహప్రవేశము చేసేవారికి తిథివార నక్షత్రాలతో పనిలేదు. అనంతరమైనచో విషమ వర్షమాసాదులు చూసుకోవాలి.


వృషభ, మిథున, కర్కాటక, సింహ, వృశ్చిక, ధనూ, కుంభ, మీనలగ్నములు మంచివి. ద్వాదశ శుద్ధి చూడాలి. బుధ, గురు, శుక్రవారములు – అశ్వి, రో, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, మఖ, మూ, పున, జ్యే, ధని, రేవతీ తారలు – 2, 3, 5, 7, 10 తిథులు మంచివి.

9. **నవ వధువు అత్తవారింట ఉండదగనివి :** వివాహమైన మొదటి సంవత్సరం క్రొత్త పెండ్లికూతురు అత్తవారింట జ్యేష్ఠంలో వుంటే బావగారికి, పుష్య, ఆషాఢాలలో వుంటే మామగారికి – అధికమాసంలో భర్తకు, క్షయ మాసంలో వధువుకు కీడు.

10. **నవవధువు పుట్టింట వుండదగనివి :** పెండ్లి అయిన పిదప వచ్చిన తొలి చైత్రమాసంలో క్రొత్త పెండ్లికూతురు పుట్టింట వుండకూడదు. ఉంటే, తండ్రికి గాని, కుటుంబ యజమానికి గాని హాని.

11. **గాజులు పెట్టుటకు :** 5వ నెలలోగాని, 7వ నెలలోగాని (బేసి నెలలలో) పెట్టవలెను.

12. **పుంసవన సీమంతములు :** 2, 3, 5, 7, 10, 13, 15 తిథులు – బుధ, గురు, శుక్రవారములు – రో, హ, చి, స్వా, పుష్య, ఉత్తరాత్రయం, పున, అనూ, శ్ర, ధని, శత, రేవతీ, తారలు – మేష, మిథున, ధనూ, కుంభ లగ్నములు మంచివి. 3వ మాసము పుంసవనము చేయుటకు, సీమంత మునకు 4, 6, 8 నెలలు మంచివి.



పురిటి విషయములు



1. **పురిటికి తెచ్చుటకు :** 7 లేదా 9వ నెలలో తేవాలి.
2. **పురిటి విధి :** తొలి రెండు పురుళ్ళు పుట్టింట, 3వ పురుడు అత్తింట పోయవలెను. 3వ పురుడు పుట్టింట పోసినచో శిశుహాని.
3. **బాలెంతరాలి పథ్యమునకు :** 2, 3, 5, 7, 9, 10, 11, 13, 15, తిథులు – రో, మృ, పున, పుష్య, అనూ, శ్ర, ధ, శత, రే, ఉత్తరాత్రయతారలు – బుధ, గురు, శుక్రవారములూ మంచివి. పథ్యలగ్నాత్తు పదవయింట పాపగ్రహముకాని, వీక్షణగాని లేకుండా చూడాలి.
4. **బాలెంత స్నానం :** పురుడయిన 11వ నాడే చేయించాలి. ఒకవేళ అట్లు కుదరని యెడల ఆది, మంగళ, గురువారములు అశ్వి, రోహిణి, మృగ, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, రేవతీ తారలు మంచివి.
5. **బాలెంతరాలు నీళ్ళు తోడుటకు :** పురుడైన 21, 23, 25, 27, 29 రోజులలో 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు – మృ, పున, హ, అనూ, మూ, శ్రవణ తారలూ కలిసివచ్చిన – సోమ, బుధ, గురువారాలలో అనూ, మూ, శ్రవణ తారలూ కలిసి వచ్చిన – సోమ, బుధ, గురువారాలలో ఏదోనాడు జలపూజ చేయించి, నూతిలో చేదవేయించి నీళ్ళు తోడించాలి.
6. **శిశువునకు మొలత్రాడు కట్టుటకు :** పురిటి శుద్ధినాడే కట్టుట శుభము. కుదరని ఎడల, మంచి తిథిలో అశ్వి, రో, మృ, పుష్య, ఉత్తరాత్రయము, హ, అనూ, మూ, రేవతీ తారలతో కూడిన మంగళవారమునాడు మొలత్రాడు కట్టుట మంచిది. ఈ తంతు 5వ మాసమందు చేయుట మంచిదని కొందరి మతము. వెండి, బంగారు తాడులుగాని, పసుపు,

తెలుపు త్రాడులుగాని కట్టవలెను. మొలత్రాడునకు నల్లపూసలు, రాగి కాని, పురిటివేళ తీసిన శిశువు బొడ్డుగాని కట్టినచో గాలీ ధూళీ దోషములు సోకకుండా ఉంటుంది.



7. **ఉయ్యాలలో వేయుటకు :** జననాది 1, 3, 5 నెలల్లో వర్జ్య దుర్ముహూర్తములు లేనివేళ, అష్టమశుద్ధి గల వృష, మి, కర్కాటక, కన్యా, తు, ధ, మీన లగ్నములలో శిశువు యొక్క శిరస్సు తూర్పు దిశగా ఉండునట్లుగా తొట్టెలో పరుండబెట్టవలెను. ఇందుకు సో, బు, గు, శుక్రవారములు 2, 3, 5, 7, 10, 13 తిథులు, అశ్వి, రో, మృ, పున, పుష్య, హ, చి, అనూ, రే, ఉత్తరాత్రయ తారలు మేలు.

8. **పురిటి శిశువు గృహాంతరము చేర్చుటకు :** 1, 2, 3, 5, 7, 10, 11, 12, 13, 15 తిథులలో అశ్వి, మృ, పున, పుష్య, హ,చి, అనూ, రేవతీ తారలలో చంద్రబలము బాగుగా ఉన్నపుడు బుధ, గురు, శుక్ర వారములలో శుభగ్రహ వీక్షణములలో నున్న కన్య, కుం, తు, మ, వృశ్చిక లగ్నములు శుభము.

బిడ్డల విషయమై శుభాశుభములు

1. **నామకరణమునకు :** సో, బు, గు, శుక్రవారములు 2, 3, 5, 7, 10, 11, 13 తిథులు – అశ్వి, రో, మృ, పున, పుష్య, మ, హ, స్వా, చి, అనూ, శత, ఉత్తరాత్రయ తారలు – అష్టమ శుద్ధిగల వృష, సిం, వృశ్చి, కుంభలగ్నములు మంచివి. బిడ్డ పుట్టిన 11, 21, 29 దినములలో గాని, 3వ నెలలో గాని పేరు పెట్టాలి.

2. **కేశ ఖండనం :** 2, 3, 5, 7, 10, 13 తిథులూ సో, బు, గు, శుక్రవారములు అశ్వి, మృ, పున, పుష్య, శ్ర, ధ, శతభిషా తారలూ మంచివి. స్త్రీ శిశువులకు బేసి మాసము, మగబిడ్డలకు సరిసమాసము మేలు.

3. **ముక్కు, చెవులు కుట్టుటకు :** 6, 7, 8 నెలల్లో – శుక్లపక్షములో – అష్టమశుద్ధీ గురుబలమూ వున్న వృష, మి, కర్కాటక, కన్య, ధ, మీనలగ్నములలో పగటిపూట జరపాలి. భ, కృ, ఆరు, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, వి.జ్యే, మూలా అనే 11 తారలూ తప్ప తక్కినవన్నీ మంచివే. సో, బు, గు, శుక్రవారములూ 2, 3, 5 7, 10, 13 తిథులు శ్రేష్ఠమైనవి.



4. **అన్నప్రాశనము :** మగబిడ్డలకు 6, 8, 10, 12 నెలల్లోనూ – స్త్రీ శిశువులకు 7, 9, 11 నెలల్లోనూ లగ్న శుద్ధీ, దశమ శుద్ధీ కలిగిన వృష, మి, కట, కన్యా, ధ, మీన లగ్నములలోనూ మాత్రమే చేయాలి. అశ్వి, రో, పున, పుష్య, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రే ఉత్తరాత్రయం – ఈ 15 తారలు మాత్రమే మంచివి. 2, 3, 5, 7, 10, 13 తిథులు – సో, బు, గు, శుక్రవారములు శ్రేష్ఠములు. ఈ తంతు మధ్యాహ్నం 12 గంటల లోపలనే జరిపించాలి.



5. **ఉపనయనము :** మూఢము, దక్షిణాయనం పనికిరావు. అనాధ్యయన రహితమైన 2, 3, 5, 7, 10 తిథులు అశ్వి, రో, మృ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, స్వా, అనూ, శ, ధ, శత, రేవతీ తారలు మంచివి.

